తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

బుధవారం
25 నవంబర్ 2026

పేజీలు : 08

Follow :

కార్మికుల విశ్వాసానికి నిదర్శనం

ఈసీఐఎల్ యూనియన్ విజయం

- **51 శాతానికి పైగా ఓట్లతో చారిత్రాత్మక గెలుపు..**
- **భాస్కర్‌రెడ్డి, డేవిడ్‌రాజ్ నాయకత్వంపై వినోద్‌కుమార్ ప్రశంసలు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 24 (జనంసాక్షి)

కార్మికుల ఐక్యత.. నాయకత్వంపై నమ్మకం.. ఉద్యోగుల భవిష్యత్తుపై భరోసా.. ఇవే ఈసీఐఎల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ విజయానికి పునాదులని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. 51 శాతానికి పైగా ఓట్లు సాధించి హోల్ నెగోషియేటింగ్ బాడీగా గుర్తింపు పొందే అర్హత సాధించడం కార్మికుల ఐక్యతకు నిదర్శనమని కొనియాడారు. ఈసీఐఎల్‌లో ఈ నెల 21న నిర్వహించిన యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికల్లో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఘన విజయం సాధించింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం యూనియన్ అధ్యక్షుడు సీహెచ్. భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డేవిడ్‌రాజ్‌లకు ఘనంగా సన్మానం నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు యూనియన్ నేతలకు అభినందనలు తెలిపారు. అనంతరం బోయినపల్లి వినోద్‌కుమార్ నాయకులను సత్కరించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. భిన్న రాజకీయ భావజాలాలు కలిగిన బీఎంఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాలు ఏకమై పోటీ చేసినా, ఈసీఐఎల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ విజయాన్ని అడ్డుకోలేకపోయాయని పేర్కొన్నారు. ప్రాంతీయ, భాషా, సామాజిక విభేదాలను అధిగమించి, కార్మికులు తమ భవిష్యత్తుకు ప్రాధాన్యమిచ్చారని తెలిపారు. రానున్న పదేళ్లపాటు ఉద్యోగుల ఆర్థిక



భవిష్యత్తును ప్రభావితం చేసే వేతన సవరణను సాధించగల అనుభవం, సామర్థ్యం, నిబద్ధత భాస్కర్‌రెడ్డి, డేవిడ్‌రాజ్ నాయకత్వానికి ఉన్నాయని కార్మికులు విశ్వసించారని చెప్పారు. ఆ నమ్మకమే ఈ ఘన విజయానికి కారణమన్నారు. బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్, బీడీఎల్ యూనియన్ నాయకుడు దానకర్ణ చారి సమన్వయంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, గణేష్, రాజశేఖర్, పద్మారెడ్డి, కేశయ్య, సత్యనారాయణ, వీరు నాయక్, రమేష్, జె.రమేష్, శ్రీను బి.వెంకటేష్, బి.శ్రీకాంత్, వెంకటేష్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, ఎం.రవి, సురేంద్ర, బాల్ సింగ్, రాజు, జయశంకర్, ప్రభాకర్, ఎల్.రమేష్, లక్ష్మయ్య, ఫరీద్, బాలమురుగన్, సంతోష్, శ్రీశైలం, విజయ, సాహిత్య తదితరులు పాల్గొన్నారు.



తాండూరు సంపదను కొడంగల్‌కు తరలిస్తుంటే ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారా?

లోపలి పేజీలో

బీజేపీ జిల్లా అధ్యక్షుడు యు. రమేష్ కుమార్

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో చేపడుతున్న అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా కాగ్నా నది గుంతలమయంగా మారి, విశ్వనాథ్ పూర్ గ్రామానికి చెందిన కిష్టప్ప (40) అనే వ్యక్తి మృతి చెందడం పట్ల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధ్యక్షులు యు. రమేష్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

నర్సాపూర్ ప్రధాన రహదారి..

యమలోకానికి యమదారి

గుంతలమయంగా మారిన ఆర్‌అండ్‌బీ రహదారి

- **ప్రయాణమంటేనే ప్రాణసంకటం.**
- **ప్రమాదాలు జరిగాకే స్పందిస్తారా.?**
- **తక్షణమే నూతన రహదారి నిర్మించాలి : సర్పంచ్ బీర్ల రాజు**



ధారూర్,నవంబర్ 24(జనంసాక్షి) : నర్సాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి దుస్థితి చూస్తుంటే అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి ప్రయాణికులకు ప్రాణసంకటంగా పరిణమించింది.గ్రామానికి వెళ్లాలంటేనే వాహనదారులు భయపడే పరిస్థితి నెలకొంది. రహదారి పరిస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారిపై ప్రతిరోజూ గ్రామస్తులు, రైతులు,విద్యార్థులు,వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. అడుగడుగునా ఏర్పడిన గుంతల కారణంగా వాహనాలు నడపడం కష్టంగా మారింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే ప్రమాదం పొంచి ఉంది. నర్సాపూర్ ప్రధాన రహదారి పరిస్థితి చూస్తుంటే గ్రామానికి వెళ్లే దారినా.?లేక యమలోకానికి తీసుకెళ్లే యమదారినా? అనే ఆవేదన గ్రామస్తుల్లో వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో రహదారికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం కాకుండా పూర్తిస్థాయి లో నూతన రహదారి నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ సర్పంచ్ బీర్ల రాజు మాట్లాడుతూ నర్సాపూర్ ప్రధాన రహదారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని,పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఆశించిన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గుంతలు పూడ్చే తాత్కాలిక చర్యలు కాకుండా నాణ్యతతో కూడిన నూతన రహదారిని నిర్మించాలని డిమాండ్ చేశారు.ప్రమాదం జరిగి ఎవరి ప్రాణాలైనా పోయిన తర్వాతే అధికారులు స్పందిస్తారా.?అని ప్రశ్నించారు.ప్రజల ప్రాణాలకు విలువ ఇచ్చి ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నూతన రహదారి నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు.నర్సాపూర్ గ్రామ ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సర్పంచ్ బీర్ల రాజు కోరారు.



రెండు నెలలుగా జీతాల్లేవు

కార్మికుల గోడు పట్టించుకోరా.?

- **గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి**
- **కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి**
- **సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. మహిపాల్ డిమాండ్**



ధారూర్, నవంబర్ 24 (జనంసాక్షి) : గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని,పెరుగుతున్న ధరల కు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని, కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజలకు నిత్యా వసర సేవలు అందించడంలో గ్రామపంచా యతీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి కార్మికుల కు రెండు నెలలుగా వేతనాలు అందక పోవడం ఆందోళన కరమన్నారు. రోజు రోజు కు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నా రు. ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాల ను తక్షణమే విడుదల చేయడంతో పాటు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయా లని డిమాండ్ చేశారు.

కార్మికులకు సంవత్సరానికి మూ డు యూనిఫాంలు అందించాలని, ప్రమాద బీమా కింద రూ.20 లక్షల సౌకర్యం కల్పిం చాలని, విధులు నిర్వహిస్తున్న ప్రతి కార్మికుడికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.కార్మిక కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు,ఇంటి స్థలాలు మంజూరు చేసి వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెలు, ఆందోళనలు,పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కార్మికుల హక్కులను కాపాడేందుకు ఐక్యంగా ఉద్యమిస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.మహిపాల్ స్పష్టం చేశారు.

చీర్యాలలో కార్తీక పౌర్ణమి శోభ

- **లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు**
- **వ్రతాలు, అభిషేకాలతో ఆలయంలో ఆధ్యాత్మిక సందడి**



లోపలి పేజీలో

కార్తీక పౌర్ణమి వేళ శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు



తాండూరు నవంబర్ 24(జనంసాక్షి) కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా శివాలయాలలో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే భక్తజనం ఆలయాలకు తరలివచ్చి శివలింగానికి రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో ని పలు శివాలయఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది. భక్తులు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల చుట్టూ వెలిగిన వేలాది దీపాలతో ఆ ప్రాంతమంతా దీపకాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోయింది. మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని దీపారాధన చేసి, శివునికి బిల్వపత్రాలు, పూలతో అర్చనలు చేశారు. “ఓం నమఃశివాయ”, “హర హర మహాదేవ్” నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.కార్తీక పౌర్ణమి రోజున శివునికి దీపారాధన చేస్తే సకల కోరికలు నెరవేరుతాయని, కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయని భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశారు.

కష్టాల్లో తోడుగా కన్నీళ్లలో భరోసా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

బాధిత కుటుంబానికి 50వేల ఎల్ఓసి అందజేత



మర్పల్లి నవంబర్ 24 (జనంసాక్షి) వికారాబాద్ నియోజకవర్గం మర్పల్లి మండల పరిధిలోని కోటమ్మర్పల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహిళ బేరళ్ళి అండాళమ్మ అనారో గ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. అనారోగ్యంతో బాధపడు తున్న బేరళ్ళి అండాళమ్మకు తెలంగాణ శాసనసభ సభా పతి వికారా బాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవతో ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి రూ. 50 వేల విలువైన ఎల్ఓసిని మంజూరు చేయించారు. మంజూ రైన ఎల్ఓసిని అండలమ్మ కుమా రుడు మాణిక్ రెడ్డి అందజేశారు. అత్యవసర సమయంలో తన కుటుం బాన్ని ఆదుకొని 50 వేల ఎల్ఓసిని మంజూరు చేయించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అండలమ్మ కుమారుడు మాణిక్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశాడు.

పైలెట్ రోహిత్ రెడ్డిని కలిసిన మెతుకు ఆనంద్



తాండూరు నవంబర్ 24(జనంసాక్షి)మణికొండలోని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో వికారాబాద్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ టౌన్ ప్రెసిడెంట్ గోపాల్ అన్న కుమార్తె వివాహ వేడుకకు హాజరుకావాలని కోరుతూ శుభలేఖ అందజేసి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జ్ఞానసరస్వతి దేవాలయంలో విద్యార్థులచే భక్తిశ్రద్ధలతో ‘సహస్ర దీపాళంకరణ’



యాచారం, నవంబర్ 24(జనం సాక్షి) పరమ పవిత్రమైన కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయంలో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ‘సహస్ర దీపాళంకరణ’ కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆలయ ప్రాంగణమంతా వేలాది దీపాలతో అలంకరించడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.సాయంత్రం సంధ్యా సమయంలో వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు మరియు మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం చిన్నారులు, విద్యార్థులు భక్తిభావంతో: దీపం జ్యోతిః పరబ్రహ్మ దీపం జ్యోతిర్జనార్దనః దీపో హరతు మే పాపం సంధ్యా దీపం నమోస్తుతే అంటూ శ్లోక పఠనం చేస్తూ, ఆలయ ప్రాంగణంలో స్వస్తిక్, ఓంకారం, శ్రీచక్రం వంటి ఆకృతుల్లో దీపాలను వెలిగించారు. చిరు దీపాల కాంతులతో శ్రీ జ్ఞానసరస్వతి ఆలయం దేదీప్యమానంగా వెలిగిపోయింది. కార్తీక మాసంలో దీపారాధన చేయడం వల్ల అజ్ఞానమనే చీకట్లు తొలగి, విద్యార్థులకు సద్బుద్ధి, జ్ఞానం, ఆయురారోగ్యాలు కలుగుతాయని ఆలయ అర్చకులు, పెద్దలు ఈ సందర్భంగా వివరించారు. ఆలయ సమన్వయ మండలి సభ్యులు మరియు మాతృమండలి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . చిన్ననాటి నుంచే పిల్లల్లో ఆధ్యాత్మిక చింతన, మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని సమన్వయ మండలి సభ్యులు పేర్కొన్నారు. మాతృమండలి సభ్యులు విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ ప్రోత్సహించారు.కార్యక్రమం అనంతరం భక్తులకు, విద్యార్థులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పునీతులయ్యారు.

ఎన్టీఆర్‌లో ఎస్ఎస్‌బీఎం టోర్నమెంట్ ప్రారంభోత్సవం

ఉప్పల్‌లో నాలుగు రోజుల పాటు క్రికెట్, వాలీబాల్ పోటీలు.. దేశవ్యాప్తంగా 8 సీఎస్ఐఆర్ సంస్థల నుంచి 176 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు

ఉప్పల్, నవంబర్ 24 (జనం సాక్షి): ఉప్పల్‌లోని సీఎస్ఐఆర్--జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ (ఎన్‌జీఆర్ఐ) ఆధ్వర్యంలో 53వ శాంతి స్వరూప్ భట్నాగర్ మెమోరియల్ టోర్నమెంట్--2026, జోన్--4 అవుట్‌డోర్ క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. నవంబర్ 25 నుంచి 28 వరకు నాలుగు రోజుల పాటు ఎన్‌జీఆర్ఐ క్యాంపస్‌లో ఈ క్రీడా పోటీలు జరగనున్నాయి. సీఎస్ఐఆర్--ఎన్‌జీఆర్ఐ, సీఎస్ఐఆర్ స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు సంయుక్తంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నాయి.సీఎస్ఐఆర్ వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్ డాక్టర్ శాంతి స్వరూప్ భట్నాగర్ జ్ఞాపకార్థం ఏటా నిర్వహించే ఈ క్రీడా వేడుకలు, సంస్థ ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం, జట్టుకృషి, ఆరోగ్యకరమైన పోటీ తత్వం, పరస్పర స్నేహభావాలను పెంపొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్నాయి.ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవం నవంబర్ 25న ఎన్‌జీఆర్ఐలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో జరగనుంది. తెలంగాణ రాష్ట్ర క్రీడలు, యువజన సేవలు, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను అధికారికంగా ప్రారంభించనున్నారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి గౌరవ అతిథిగా పాల్గొననున్నారు. ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ కుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నారు. సీఎస్ఐఆర్ స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు అధ్యక్షుడు డాక్టర్ ఆర్. ప్రదీప్ కుమార్, సీఎస్ఐఆర్--ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎం.జె. నందన్ తదితరులు పాల్గొననున్నారు. క్రీడాకారుల కవాతుతో ప్రారంభమయ్యే వేడుకల్లో ఉత్సవ దీపం వెలిగింపు, స్వాగత ప్రసంగాలు, ప్రముఖుల సందేశాలు, టోర్నమెంట్ స్మారక చిహ్నం విడుదల, ట్రోఫీల ఆవిష్కరణ, అతిథుల సత్కారం, క్రీడాకారుల ప్రమాణ స్వీకారం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ పోటీల్లో క్రికెట్, వాలీబాల్ క్రీడాంశాలు ఉండగా, దేశం లోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎనిమిది సీఎస్ఐఆర్ ప్రయోగశాలలు, సంస్థల నుంచి సుమారు 176 మంది క్రీడాకారులు పాల్గొం టారు. ఒక్కో జట్టులో క్రికెట్‌కు 14 మంది, వాలీబాల్‌కు 8 మంది చొప్పున మొత్తం 22 మంది క్రీడాకారులు ఉంటారు.నాలుగు రోజుల పాటు సాగనున్న ఈ టోర్నమెంట్ క్రీడాకారుల ప్రతిభకు వేదికగా నిలవడంతో పాటు సీఎస్ఐఆర్ సంస్థల మధ్య సోదరభావం, ఐక్యత, పరస్పర సహకారం, క్రీడాస్ఫూర్తిని మరింత బలోపేతం చేయనుంది.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలి



:ఎంసి పల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశం

శామీర్ పేట్, నవంబర్ 24(జనం సాక్షి)మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశం ఆధ్వర్యంలో 8వ, 9వ మరియు 21వ వార్డుల కాంగ్రెస్ పార్టీ కమిటీల ఎన్నిక కార్యక్రమాన్ని ఓ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో మూడు వార్డుల పూర్తి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 8వ వార్డు అధ్యక్షులుగా ముక్కెర ఈశ్వర్, 9వ వార్డు అధ్యక్షులుగా ఆకుల నాగేష్, 21వ వార్డు అధ్యక్షులుగా శ్రీనాథ్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా దోసకాయల వెంకటేశం మాట్లాడుతూ..మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయ డానికి వార్డు కమిటీలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ నెల నవంబర్ 26న నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించనున్న సంవిధాన్ రక్షా బచావ్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయ్యాలని దోసకాయల వెంకటేశం పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడ్డ బాల నరసింహ, రాజుగల్లా భూపాల్ మున్సిపల్ కమిటీ సెక్రటరీ తుంకి వెంకటేశం, ప్రభాకర్ రెడ్డి, మంత్రాల బాల నరసింహ, కందిరాంరెడ్డి, ప్రేరమైన ప్రవీణ్, వెంకట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు నాగేష్, బూడిద వెంకటేష్, ఆకుల నర్సింలు, వట్టెల బాలేష్, దుర్గం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

కోటి దీపాలు వెలిగించడం అంటే మనలోని చీకటిని తొలగించడమే

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త విఠల్ నాయక్



తాండూరు నవంబర్ 24(జనంసాక్షి)కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో కోటి దీపాలు వెలిగి, ఆలయ ప్రాంగణం దివ్య కాంతులతో వెలిగిపోయింది.ఈ పవిత్ర సందర్భంగా తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త విఠల్ నాయక్,వర్త కిష్టమ్మ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలోఉదయాన్నే అభిషేకం, అర్చనల్లో పాల్గొని, స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో కోటి దీపాలు తమ చేతులతో వెలిగించి భక్తిని చాటుకున్నారు. దీపాల కాంతుల మధ్య దంపతులు చేసిన పూజ అక్కడున్న భక్తులందరినీ ఆకట్టు కుంది. ఆధ్యాత్మిక వాతావరణంలో, పవిత్ర కార్తీక మాసంలో దంపతులు కలిసి దీపం వెలిగించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ కార్తీ క పౌర్ణమి రోజున శ్రీశైలంలో స్వామివారిని దర్శించుకోవడం మా పూర్వజన్మ సుకృతం. కోటి దీపాలు వెలిగించడం అంటే మనలోని చీకటిని తొలగి ంచుకుని, జ్ఞాన జ్యోతిని వెలిగించుకోవడమే. తాండూరు ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, మా కుటుంబంతో పాటు నియో జకవర్గ ప్రజలందరి కోసం స్వామివారిని వేడుకున్నాం. శ్రీ భ్రమరాంబ మల్లి కార్జున స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నానని తెలిపా రు.ఈ కార్యక్రమంలో విఠల్ నాయక్ తో పాటు కుటుంబ సభ్యులు, అనుచ రులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తరలించాలి.. ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు!

ప్రభుత్వాలు వెంటనే స్పందించాలి.. పోరాట కమిటీ దీక్షకు టీచర్స్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు



జవహర్ నగర్, నవంబర్ 24 (జనంసాక్షి):జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తరలించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ చెన్నాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరాన్ని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా కమిటీ సందర్శించి పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కర్నే సురేందర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ కారణంగా భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, విషపూరిత వాయువులు, దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య ప్రభావంతో స్థానికులు శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులు తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో పలువురు మరణించడం ఆందోళన కలిగిస్తోందన్నారు.ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా నిర్లక్ష్యం వీడి తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ కాలుష్యంపై సమగ్ర వైద్య, పర్యావరణ పరీక్షలు నిర్వహించి, బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు డంపింగ్ యార్డ్ తరలింపునకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. ప్రజల ప్రాణాలు పోయిన తర్వాత స్పందించడం కాకుండా ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకన్న, ఏఐఎఫ్‌టీయూ నాయకులు మల్లేష్, ఐఎఫ్‌టీయూ నాయకులు శివబాబు, సీపీఐ (ఎంఎల్) నాయకులు దుర్గయ్య, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు సురేందర్, సావిత్రి తదితర ప్రజాసంఘాల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణులకు న్యాయం చేస్తాం



- మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన భీమ్‌భరత్ వర్గీయులు
- ఇరువర్గాలతో చర్చించి సమన్వయం చేస్తామని మంత్రి హామీ

చేవెళ్ల, నవంబర్ 24 (జనంసాక్షి) చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పామేన భీమ్‌భరత్ కోరారు. ఈ మేరకు మంగళవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆయన నివాసంలో భీమ్‌భరత్ వర్గీయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భీమ్‌భరత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు నియోజకవర్గంలో తగిన ప్రాధాన్యత లభించడం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ, మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ కమిటీ, పీఏసీఎస్ తదితర నామినేటెడ్ పదవులను కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారికి కేటాయించాలని కోరారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ.. త్వరలోనే ఇరువర్గాలను కూర్చోబెట్టి చర్చించి సమన్వయం చేస్తామని తెలిపారు. నామినేటెడ్, పార్టీ పదవుల కేటాయింపులో 60:40 నిష్పత్తిని పాటించేలా చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో భీమ్‌భరత్ వర్గీయులకు భరోసా లభించింది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, నవాబుపేట, షాబాద్ మండలాలకు చెందిన భీమ్‌భరత్ వర్గీయులు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, ఎస్.జంగా రెడ్డి, బండారి వెంకట్ రెడ్డి, పడాల రాములు, మాజీ సర్పంచ్ నర్సింహులు, రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

శ్రీ దత్తాత్రేయ క్షేత్రంలో ప్రత్యేక పూజలు

ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి



తాండూరు నవంబర్ 24(జనంసాక్షి)కర్ణాటక రాష్ట్రంలోని కలబురిగి జిల్లా ఘన్గాపూర్‌లో వెలసిన ప్రసిద్ధ శ్రీ దత్తాత్రేయ స్వామివారి క్షేత్రాన్ని మంగళవారం పౌర్ణమి పర్వదినం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి సందర్శించి, స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన పౌర్ణమి రోజున దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని, మన రాష్ట్రం సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని మనసారా ప్రార్థించానని తెలిపారు.ఆయన వెంట రాష్ట్ర టీపీసీసీ ప్రచార కోఆర్డినేటర్ కరణం పురుషోత్తం రావు, బీదర్ రాజశేఖర్, బిర్కట్ రఘు, రవికుమార్, సంగిశెట్టి అభిషేక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జవహర్ నగర్ అధ్యక్షుడిగా కాశోజు సోమేశ్వర చారి

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: నూతన అధ్యక్షుడు



జవహర్ నగర్ నవంబర్ 24:(జనంసాక్షి):జవహర్ నగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన కాశోజు సోమేశ్వర చారి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఇన్‌చార్జి నాగరాజును కూడా కలిసి తన నియామకంపై కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం సోమేశ్వర చారి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. యువతను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల వైపు చైతన్యపరుస్తూ, జవహర్ నగర్‌లో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు మాట్ల క్రాంతి కుమార్, నాయకులు ఈసక్, జగదీశ్, శ్రీను తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడు సోమేశ్వర చారికి శుభాకాంక్షలు తెలిపారు.

బాలాజీ ఆలయంలో అద్దాల మండపం యంత్ర ప్రతిష్ఠ

మైనంపల్లి దంపతుల ప్రత్యేక పూజలు.. వైభవంగా మహోత్సవం



అల్వాల్, నవంబర్ 24 (జనంసాక్షి): దేవుని అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించిన అద్దాల మండపం యంత్ర ప్రతిష్ఠాపన మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దంపతులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన మైనంపల్లి దంపతులకు ఆలయ ఈవో సతీష్, ఛైర్మన్ రాజగోపాల్ సైంచార్ దంపతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.వేద పండితులు ఆచార్య విజయసారథి, రఘు పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పంతుల ఆధ్వర్యంలో యంత్ర ప్రతిష్ఠాపన పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, రామచందర్‌రావు, బాలకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, రవి, వెంకటేశ్ గౌడ్, నిమ్మ సు జాతారెడ్డి, విజయలక్ష్మి, శారద, స్థానిక నాయకులు తోట లక్ష్మీకాంతరెడ్డి, రాజ్ జితేంద్రనాథ్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు, పజాప్రతినిధుల ప్రశంసలు పొందుతున్న ఎంపీడీవో నర్సింలు

- ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ
- ఆప్యాయ పలకరింపు.ఆత్మీయ స్పందనతో ప్రజలకు చేరువ
- తన పరిధిలో ఉంటే సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు



ధారూర్, నవంబర్ 24 (జనంసాక్షి): ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ధారూర్ మండల ఎంపీడీవో నర్సింలు ప్రజల మన్ననలు, ప్రజాప్రతినిధుల ప్రశంసలు పొందుతున్నారు. అధికారి హోదా కంటే ప్రజా సమస్యలకే అధిక ప్రాధాన్యత ఇస్తూ,ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మెలుగుతున్న ఆయన పనితీరు మండలంలో అందరినీ ఆకట్టుకుంది కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలను చిరునవ్వుతో పలకరిస్తూ,వారి సమస్యలను ఓపికగా వింటూ పరిష్కారానికి తనవంతు కృషి చేయడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు గ్రామ సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చినప్పుడు సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి సంబంధిత సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.ముఖ్యంగా తన పరిధిలో పరిష్కరించే అవకాశం ఉన్న సమస్యల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక చొరవ చూపుతున్నారని పలువురు పేర్కొంటు న్నారు. సమస్యలతో కార్యాలయానికి వచ్చిన వారి ని విసుక్కోకుండా, వారి ఇబ్బందులను అర్థం చేసుకొని తగిన సూచనలు చేస్తూ భరోసా కల్పిస్తున్నారు. అధికారుల వద్దకు వెళ్లాలంటే సామాన్య ప్రజలు కొన్నిసార్లు ఇబ్బందిపడే పరిస్థితులు ఉం టాయి. అలాంటి వారికి ఆత్మీయంగా పలకరిస్తూ, వారి సమస్యలను తెలుసుకొని స్పందించే అధికారి ఉండటం ప్రజలకు ఎంతో ఊరట నిస్తోంది. ప్రజాప్రతినిధు లతోనూ సత్సంబంధాలు కొనసాగిస్తూ, గ్రామాల అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయానికి ప్రాధాన్యత ఇస్తుండటంతో ఆయనపై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండే అధికారులు ఉన్నప్పుడే ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరుగు తుందని, ప్రజలతో మమేకమై పనిచేసే అధికారులకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆప్యాయ పలకరింపు, బాధ్యతాయుతమైన విధుల నిర్వహణ, సమస్యల పట్ల సానుకూల స్పందనతో ముందుకు సాగుతున్న ఎంపీడీవో నర్సింలు పనితీరు ప్రజలతో పాటు ప్రజాప్రతినిధుల మన్ననలు పొందుతున్నారు.

తాండూరు సంపదను కొడంగల్‌కు తరలిస్తుంటే ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారా?

బీజేపీ జిల్లా అధ్యక్షుడు యు. రమేష్ కుమార్.

తాండూరు నవంబర్ 24(జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో చేపడుతున్న అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా కాగ్నా నది గుంతలమయంగా మారి, విశ్వనాథ్ పూర్ గ్రామానికి చెందిన కిష్టప్ప (40) అనే వ్యక్తి మృతి చెందడం పట్ల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధ్యక్షులు యు. రమేష్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సంఘటన స్థలాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాగ్నా నదిలో ఎటువంటి అనుమతులు లేకుండా, పరిమితులకు మించి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని గతంలో అనేకసార్లు సంబంధిత అధికారులకు బీజేపీ తరపున విజ్ఞప్తి చేసినప్పటికీ వారు పెడచెవిన పెట్టి నిర్లక్ష్యం వహించారు. ప్రభుత్వ, అధికారుల నిర్లక్ష్యం వల్ల గడిచిన ఎనిమిది నెలల్లో ఇది మూడో మరణం. కాగ్నా నది తీరం ఒక బొందలగడ్డగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇంటికి ఆధారమైన వ్యక్తిని కోల్పోయి రోడ్డున పడిన కిష్టప్ప కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే వైఖరిపై నిరసన అభివృద్ధి పేరుతో తాండూరులోని ఇసుక సంపదను కొడంగల్ కు తరలిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారు. ఆగమవుతున్న తాండూరును కాపాడే విషయంలో ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని ప్రశ్నించే పరిస్థితి ఉందా?" అని బీజేపీ తరపున నిలదీశారు .భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు, ఈ ఘటనపై తక్షణమే సమగ్ర దర్యాప్తు జరిపి, నిర్లక్ష్యానికి కారణమైన కాంట్రాక్టర్లు మరియు సంబంధిత అధికారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యు. రమేష్ కుమార్ తో పాటు జిల్లా నాయకులు బంటారం భద్రేశ్వర్, యాలాల మండల అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పటేల్ కరుణాకర్‌కు పైలెట్ రోహిత్ రెడ్డి పరామర్శ



తాండూరు నవంబర్ 24(జనంసాక్షి) : తాండూరు మున్సిపాలిటీ 34వ వార్డు కౌన్సిలర్ సుప్రిత పటేల్ భర్త, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పటేల్ కరుణాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి గచ్చిబౌలిలోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తాండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్నారు.ఈ సందర్భంగా పటేల్ కరుణాకర్‌ను పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

చీర్యాలలో కార్తీక పౌర్ణమి శోభ

- లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు
- వ్రతాలు, అభిషేకాలతో ఆలయంలో ఆధ్యాత్మిక సందడి



కీసర, నవంబర్ 24 (జనంసాక్షి) :కార్తీక పౌర్ణమి సందర్భంగా చీర్యాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ వ్యవస్థాపకులు, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ అఖండ జ్యోతిని వెలిగించగా, తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, సత్యనారాయణ వ్రతాలు, పంచామృత అభిషేకాలతో ఆలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. మంగళవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా చీర్యాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి దర్శనం కోసం మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. దర్శనం కోసం క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉండి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆలయ ప్రాంగణంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వ్రతాలు ఆచరించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సప్తవృక్షాల వద్ద కార్తీక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

పంచామృత అభిషేకాలు.. అఖండ జ్యోతి

కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయంలో తెల్లవారుజాము నుంచే పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ అఖండ జ్యోతిని వెలిగించారు. వేకువజామునే పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్వాహకులు తాగునీరు, కార్తీక దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వాహనాల పార్కింగ్‌కు సదుపాయం కల్పించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టారు. కార్తీక పౌర్ణమి వేడుకలతో ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి భక్తులు పాల్గొన్నారు

ప్రజలంతా ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలి

తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ కర్నే రాజు

మర్పల్లి నవంబర్ 24 (జనంసాక్షి) : మండలంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించని మండలంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామున నుండే భక్తులు పవిత్ర కార్తీక స్నానాలు, ఆచరించి ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామస్తులతో కలిసి గ్రామ సర్పంచ్ కర్నే రాజు దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి ప్రత్యేక దీపారాధనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా దీపాల వెలుగులలో దేవి దేవి మానంగా మారి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు స్వామివారిని దర్శించుకుని, కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని వారు ప్రార్థించారు. కార్తీక మాసంలో దీపారాధనకు ఎంతో విశిష్టత ఉండడంతో మహిళలు యువత గ్రామస్తులు పెద్దలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. భక్తుల రాకతో మండలంలోని ఆలయాలు భక్తి ఆధ్యాత్మిక వాతావరణంలో కార్తీక పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు.

ఇందిరమ్మ కుటుంబ భీమాను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



మర్పల్లి నవంబర్ 23 (జనం సాక్షి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మర్పల్లి గ్రామ సర్పంచ్ మధుగు రామేశ్వర్, ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు అన్నారు. సోమవారం మర్పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ పథకాన్ని చేపడుతుందని, తెల్ల రేషన్ కార్డు కలిగిని 18 నుండి 59 సంవత్సరాల లోపు ఉండాలని వారన్నారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినప్పుడు కుటుంబం రోడ్డున పడకుండా ఇందిరమ్మ కుటుంబ బీమా ద్వారా 5 లక్షల రూపాయల నామినీకి అందిస్తుందన్నారు. రేషన్ కార్డులో ఉన్న ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకానికి ప్రజలు ఎలాంటి ప్రీమియం చెల్లించవలసిన అవసరం లేదని ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందని వారు తెలిపారు. ఈ పథకానికి కావలసిన ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీలతో గ్రామపంచాయతీ కార్యాలయం లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ భరత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శివగంగ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వీరేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు



మహేశ్వరం,నవంబర్24(జనంసాక్షి): మహేశ్వరం మండల కేంద్రంలోని శివగంగ రాజరా జేశ్వర స్వామి రాజరాజేశ్వరి దేవి ఆలయంలో మంగళవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.గంగా జలాభిషేకంతో నూతన ముఖద్వారానికి భూమి పూజ చేశారు.మాజీ హోంశాఖ మంత్రి దేవేందర్ గౌడ్ కోరిక మేరకు కాశీ పుణ్యక్షేత్రం నుంచి తీసుకొచ్చిన పవిత్ర గంగా జలంతో పరమశివునికి అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట దేవాలయ కమిటీ డైరెక్టర్ విజయేందర్ గౌడ్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోతర్ల సుదర్శన్ యాదవ్,బీజేపీ మండల అధ్యక్షుడు యాదిష్, మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, నాగరాజ్,దేశ్యా నాయక్,సుధీర్ గౌడ్,వనంపల్లి శ్రావణ్,కాకి పరమేష్, మాజీ సర్పంచులు కాసుల సురేష్, రఘుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అంగరంగవైభవంగా మోత్కూర్‌లో శ్రీశ్రీశ్రీ రాయికుంట రామాంజనేయ స్వామి కార్తీకమాస ఉత్సవాలు



దోమ నవంబర్ 24 జనం సాక్షి : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో వికారాబాద్ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు మోత్కూర్ గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా మంగళవారం నాడు కార్తీక పౌర్ణమి సందర్భంగా రాయికుంట రామాంజనేయ స్వామి వారికి ఉదయం కనాంబీసమారాధన, ధ్వజారోహణం, శతఘటాభిషేకం, గణపతి అంజనేయ హోమం,పురుషసూక్త సహిత దివ్య అలంకరణ, హారతి,మహా మంగళ హారతి, వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అనంతరం మధ్యాహ్నం తీర్థ ప్రసాదాలు అందించి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. అదేవిధంగా సాయంత్రం స్వామి వారి పల్లకి సేవ ,భజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంతు కుమార్, ఉపాధ్యక్షులు అనంత్ రెడ్డి, దోమ మండల పిఏసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్స్ మేడిశెట్టి మల్లేశం,వార్ల బాస్కర్,దోమ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కె.విద్యాసాగర్ మరియు శివారెడ్డి పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,గొట్లచెల్క తండా సర్పంచ్ చందర్,అడ్వకేట్ ఇంద్రసేన్ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ గౌకు,రాఘవేందర్ రెడ్డి,ఎర్ర సారంగి,కండక్టర్ మల్లయ్య,రాఘవేందర్,చంద్రకాంత్,బోయిని కిరణ్, కె.సత్యయ్య, కె.అంజనేయులు, పిరంగి, చెన్నయ్య, దోమ నర్సింలు, కారుకొండ నర్సింలు,దిర్సంపల్లి మొగులయ్య, కండక్టర్ మడుగు సుధాకర్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవ సదస్సును విజయవంతం చేయాలి

బీజేపీఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి టీ. రవీందర్

రంగారెడ్డి, నవంబర్ 24(జనంసాక్షి):భారత రాజ్యాంగ దినోత్సవ సదస్సును జయప్రదం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి టి రవీందర్ పిలుపునిచ్చారు. ఈ నెల 26న మధ్యాహ్నం హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. అందుకు సంబంధించిన పోస్టర్ ను ఇబ్రహీంపట్నంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం గురించి కనీస అవగాహన లేని వారు నేడు రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతున్నారని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగబద్ధంగా పాలన అందిస్తున్నందునే దేశ ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, అంబేద్కర్ గురించి కానీ, రాజ్యాంగం గురించి కానీ మాట్లాడే నైతిక అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడం వల్లే గత 12 సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో దేశంతో పాటు రాష్ట్రంలోనూ బీజేపీ ప్రభుత్వాలే ఏర్పడ తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోమర్రిపల్లి అంజయ్య యాద వ్,వడ్డేపల్లి పాపయ్య గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు జెక్క రవీందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు బచ్చిగల్ల రమేష్, బండి మహేష్, బీజేపీ జిల్లా నాయకులు బూడిద నర్సింహా రెడ్డి, కోలన్ మల్లా రెడ్డి, మొండిగౌరెల్లి సర్పంచ్



కారడి అనిల్, మాజీ కౌన్సిలర్ గొల్లపల్లి శ్రీధర్, నాయిని పాండురంగ రెడ్డి, నడుకుడి కృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నౌస్ దాసు, జిల్లా కార్యదర్శి విక్రమ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ముత్యా ల మహేందర్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి, యాచారం అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, తూర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా

అర్హులైన వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

బోడుప్పల్-జనంసాక్షి: తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో దేశంలోనే మొదటిసారిగా కుటుంబ జీవిత బీమా పథకానికి శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారుకు దక్కుతుందని మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన చివరి రక్తపు బొట్టు కూడా దేశసేవకే అంకితం చేసిన మహనీయురాలు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేరిట "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం" తీసుకురావడం ద్వారా రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసా అందిస్తున్నారని అన్నారు.కుటుంబంలోని పెద్దకు అనుకోని పరిస్థితిలో అనూహ్య సంఘటన జరిగితే ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయి దిక్కుతోచని స్థితిలోకి నెట్టివేయబడతారని ఆయన పేర్కొన్నారు. అలాంటి సందర్భాల్లో బాధిత కుటుం బానికి చేదోడు వాదోడుగా నిలిచేలా ఈ బీమా పథకం ద్వారా ఆర్థిక సహా యం అందుతుందని తెలిపారు.ఈ పథకానికి రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగి 18 నుంచి 59 ఏళ్ల వయసు ఉన్న అర్హులు అని ఆయన వివరించారు. పథకంలో చేరాలనుకునేవారు తమ వయసు రుజువు కోసం ఆధార్ కార్డు,తెల్ల రేషన్ కార్డు తీసుకెళ్లి సమీపంలోని మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో సంబంధిత అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు.అర్హుల నమోదు కోసం ప్రభుత్వం మున్సిపాలిటీలు,కార్పొరేషన్ల పరిధిలో ప్రత్యేక కౌం టర్లు ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పథకంలో నమోదైన వ్యక్తి మర ణించినప్పుడు నామినీలకు రూ. 5 లక్షల సాయం అందుతుందని తెలిపారు.



ఉమ్మడి మండలంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



శివ కేశవుల ఆలయాలలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

శామీర్ పేట, నవంబర్24 (జనం సాక్షి) ఉమ్మడి మండలంలోని గ్రామాలలో కన్నుల పండువగా కార్తీక పౌర్ణమి వేడుకలను జరుపు కున్నారు. మంగళ వారం ఉమ్మడి శామీర్ పేట మండలంలోని అలియాబాద్ మున్సిపల్, మూడు చింతలపల్లి మున్సిపల్ లోని గ్రామాలలో భక్తులు పెద్ద ఎత్తున ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాలకు వెళ్లి స్వామివారికి అభిషేకాలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాలలోని ఆలయాలలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చు కున్నారు. మండల కేంద్రం శ్రీ భవాని రామ లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. గోత్రనామా లతో అర్చన చేశారు. అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. మధ్యాహ్నం స్వామివారికి శామీర్ పేట కు చెందిన కనకల బలరాం, చాగంటి శ్రీనివాస్, ర్యాపన్ శ్రీనివాస్ లు అన్నాభిషేకం నిర్వహించి అన్నదానం చేపట్టారు. సాయంత్రం కార్తీకదీపాలు వెలిగించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద జ్వాలాతోరణం నిర్వహించి వేడుకలు జరుపు కున్నారు. శామీర్ పేటకు చెందిన భజన మండలి ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు. అలాగే అలియాబాద్ చౌరస్తా పరిధిలోని శ్రీ రత్నాలయ వెంకటేశ్వర స్వామి, శ్రీ రమా సహిత సత్య నారాయణ స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. తుంకుంట పరిధిలోని శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో ఆలయ వ్యవస్థాపకులు, శిష్యజనోద్ధారక , వాక్ బ్రహ్మ డాక్టర్ ఎస్ వి ఎల్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఉమామహేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు. రాత్రికి లింగార్చన, జ్వాలాతోరణం నిర్వహించి వేడుకలు జరుపుకున్నాం. ఉమ్మడి శామీర్ పేట మండలంలోని ఆయా గ్రామాలలో నోములు జరుపు కున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

హయత్‌నగర్, నవంబర్ 23 (జనం సాక్షి)రోడ్డు దాటుతున్న యువకుడిని గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై మృతి చెందిన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.నల్గొండ జిల్లా చింతపల్లి మండలం కిష్టారంపల్లి గ్రామానికి చెందిన కోరపాక మహేష్ (23) సైదాబాద్‌లో నివాసం ఉంటూ ఫోటో స్టూడియోలో పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి హయత్‌నగర్ లోని సీతారాంపురం కాలనీ కమాన్ సమీపంలో ఎన్‌హెచ్-65 రోడ్డు దాటుతుండగా విజయవాడ నుంచి ఎల్బీనగర్ వైపు వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం అతడిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో మహేష్‌కు తలతో పాటు కాళ్లకు తీవ్ర గాయాల య్యాయి. వెంటనే అంబులెన్స్‌లో ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.మృతుడి సోదరుడు కోరపాక శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు హయత్‌నగర్ పోలీసులు క్రైమ్ నంబర్ 1808/2026 కింద కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనాన్ని, దాని డ్రైవర్‌ను గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నామని హయత్ నగర్ ఎస్సైఓ శంకరయ్య తెలిపారు.

స్నేహితుని కుటుంబానికి..పూర్వ విద్యార్థుల చేయూత

పిల్లల చదువులకు అండగా ఉంటామని భరోసా



రంగారెడ్డి, నవంబర్ 24 (జనం సాక్షి):ఇబ్రహీంపట్నం మండలం పెద్దతుండ్ల గ్రామానికి చెందిన బోడ మహేందర్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయాన్ని తెలుసుకున్న ఆయన చిన్ననాటి మిత్రులు, ఇబ్రహీంపట్నం రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల (1995-2000) పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పెద్దతుండ్లలోని మహేందర్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి మిత్ర బృందం రూ. 30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో మహేందర్ పిల్లల చదువులకు, కుటుంబ అవసరాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేందర్ చిన్ననాటి మిత్రుడు, స్వగ్రామానికి చెందిన సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల కిషన్, తోటి పూర్వ విద్యార్థులు మక్కపల్లి బాలరాజ్, మంద సురేష్, మస్కు సురేష్ కుమార్, నర్కుడి బలరాం, మంకు కృష్ణ, ఏర్పుల లింగం, పంది విజయ్ కుమార్, వంగల కృష్ణ ప్రసాద్, మాచర్ల సంతోష్ కుమార్, శ్రవణ్ కుమార్, మంద మహేందర్‌లతో పాటు గ్రామ వార్డు సభ్యులు గజ్జల మహేష్, గ్రామ యువకులు బోడ నరసింహ, బోడ మైసయ్య, బోడ గణేష్, దయ్యాల యాదగిరి, ఆదర్ల సాయికుమార్, బోడ కుమార్, బోడ ప్రభాకర్, బోడ సుధాకర్, గజ్జల అనిల్, శేరిగూడెం శివ తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం మండలంలో బస్వాపూర్ గ్రామంలో నీటి కష్టాలకు చెక్



బంట్వారం నవంబర్ 24 జనం సాక్షి .బంట్వారం మండలం బస్వాపూర్ గ్రామంలో ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్ ప్రత్యేక చొరవ చూపారు. ఆమె ఆధ్వర్యంలో గ్రామంలో కొత్త బోర్‌మోటార్ ఏర్పాటు చేశారు. నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతూ గ్రామ మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తున్న సర్పంచ్ను గ్రామస్థులు అభినందించారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



శామీర్ పేట, నవంబర్ 24 (జనం సాక్షి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్న దానం చేపట్టగా శామీర్ పేట కు చెందిన కీ. శే. వాసగౌని తులసయ్య గౌడ్- సుశీల దంపతుల జ్ఞాపకార్థం నరేష్ గౌడ్, దేశం శ్రీనివాస్ గౌడ్(ఎస్ ఐ) , బాబా గూడ చెందిన రాంరెడ్డి - రజని దంపతులు, అన్నదానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

సంవిధాన్ రక్షా మార్చ్‌కు భారీగా తరలిరావాలి

- రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్
- ప్రతి డివిజన్ నుంచి 100 మందికి తగ్గకుండా హాజరుకావాలి
- డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపు
- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- ముఖ్య నేతల గైర్హాజరు.. పార్టీ వర్గాల్లో చర్చ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 24 (జనంసాక్షి)

రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటమే లక్ష్యంగా ఈ నెల 26న హైదరాబాద్‌లో నిర్వహించనున్న సంవిధాన్ రక్షా మార్చ్‌ను విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా డివిజన్ అధ్యక్షులు, డీసీసీ కార్యవర్గ సభ్యులతో ఎస్ ఎన్ ఆర్ గ్రాండ్ లో ముఖ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా సంవిధాన్ రక్షా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 26న హైదరాబాద్‌లోని లిబర్టీ సర్కిల్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ బలోపేతానికి విభేదాలను పక్కనపెట్టి సమష్టిగా పనిచేయాలని సూచించారు.





ప్రతి డివిజన్‌లో పార్టీ పటిష్ఠతకు కృషి : వజ్రేష్ యాదవ్

జిల్లా పరిధిలోని ప్రతి డివిజన్ నుంచి కనీసం 100 మంది నాయకులు, కార్యకర్తలు సంవిధాన్ రక్షా మార్చ్‌కు హాజరయ్యేలా చూడాలని డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు సమష్టి కృషి అవసరమన్నారు. సమావేశంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, జిల్లాలోని ఎంఎంసి, సీఎంసీ పరిధిలోని డీసీసీ కార్యవర్గ సభ్యులు, డివిజన్ల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ముఖ్య నేతల గైర్హాజరుపై చర్చ



షామీర్‌పేటలోని ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్‌తో పాటు మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గాల ఇన్‌చార్జులు గైర్హాజరయ్యారు. జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశానికి వీరు హాజరుకాకపోవడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.

కార్తీక పౌర్ణమి వేళ సామూహిక సత్యనారాయణ వ్రతాలు

బాలాజీ సన్నిధిలో భక్తుల సందడి.. ప్రత్యేక పూజలు



అల్వాల్, నవంబరు 24 (జనంసాక్షి): కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవుని అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సామూహిక వ్రతాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ రాజగోపాల్ సైంచార్ దంపతులు వ్రత పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ వ్రతాలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు, సిబ్బంది, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి వేడుకలు.. ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, వ్రతాలు



హైదరాబాద్ సిటీ, నవంబర్ 24 (జనం సాక్షి) : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని పలు దేవాలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామికి అభిషేకాలు, అర్చనలు, కార్తీక దీపోత్సవ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు సామూహికంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఆలయ అర్చకులు వెంకటరత్నం, అంబా ప్రసాద్ పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. అదేవిధంగా మధురానగర్ బి బ్లాక్‌లోని శ్రీ నాగమాత గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రధాన అర్చకులు పురాణం సతీష్ శర్మ పర్యవేక్షణలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

కీసరగుట్టలో బాలరాజ్ యాదవ్ ప్రత్యేక పూజలు

కుటుంబసమేతంగా స్వామివారికి అభిషేకం.. కార్తీక దీపాల వెలిగింపు

కీసర, నవంబర్ 24 (జనంసాక్షి) : పరమశివుడి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కీసర డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కోల బాలరాజ్ యాదవ్ ఆకాంక్షించారు. కార్తీక మాసం సందర్భంగా కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కీసర డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కోల బాలరాజ్ యాదవ్ కుటుంబసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం స్వామివారికి అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కుటుంబసభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. శివనామస్మరణతో కీసరగుట్ట క్షేత్రం మార్మోగింది. బాలరాజ్ యాదవ్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు చేరువలో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి క్షేత్రం భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. కోరిన కోర్కెలు తీర్చే దైవ క్షేత్రంగా భక్తుల విశ్వాసాన్ని చూరగొంటోంది. పరమశివుడి కృపతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.







ఇందిరమ్మ బీమా చేసుకోండి- ధీమాగా ఉండండి

- **రాంపూర్,లో బీమా పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్**



తలకొండపల్లి నవంబర్ 23 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని గ్రామంలోని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్ తెలిపారు.సోమవారం రాంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు,గ్రామ ప్రజల సమక్షంలో జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వ్యక్తులు అకాల మరణం చెందితే కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం అమలుపరుస్తుందని తెలిపారు.ఈ పథకం ద్వారా 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల అర్హులకు రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు.కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగి మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం అందుతుందన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని,సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన వివరాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రవీందర్,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,ఏఈఓ అనిత, అంగన్వాడి టీచర్లు పద్మ,లక్ష్మీదేవి,వార్డు సభ్యులు సప్పిడి సునీత, కటికెల మధు యాదవ్,తిక్కల జంగయ్య,చంద్రకళ సుధాకర్, మాజీ ఎంపీటీసీ భీమమ్మ యాదయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

యాచారం సర్పంచులతో మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ఆత్మీయ భేటీ

- **మండలాల వారీగా కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తాం: మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి**
- **సర్ కార్యక్రమంలో చురుగ్గా పనిచేసిన కార్యకర్తలకు బహుమతులు**



యాచారం, నవంబర్ 24(జనం సాక్షి) : ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో మరింత ఆత్మీయంగా మమేకమయ్యేందుకు మండలాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాల ఏర్పాట్లపై మంగళవారం యాచారం మండలానికి చెందిన సర్పంచులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో సర్పంచులతో కలిసి భోజనం చేస్తూ గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ఆత్మీయంగా చర్చించారు.ఈ సందర్భంగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల నిర్వహించిన ూ×= కార్యక్రమంలో చురుకుగా పనిచేసిన పార్టీ కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించేందుకు ఆత్మీయ సమ్మేళనాల్లో ప్రత్యేక బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రతి బూత్‌కు సంబంధించిన వివరాలను సేకరించి, చురుకుగా పనిచేసిన కార్యకర్తల జాబితాను బూత్‌వారీగా సిద్ధం చేయాలని సర్పంచులకు సూచించారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తల సమన్వయం ఎంతో ముఖ్యమని, అందరినీ కలుపుకొని ముందుకు సాగడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. యాచారం మండల సర్పంచులతో అభిషేక్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఆత్మీయంగా గడపడం పట్ల సర్పంచులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సమగ్రాభివృద్ధితో పాటు పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

మదికంటిలో మాత మతకల్ గ్రామదేవతను దర్శించుకున్న డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

యాలాల్ :కర్ణాటక రాష్ట్రం, సేడం తాలూకాలోని మదికంటి గ్రామంలో వేంచేసి ఉన్న ఆదిశక్తి స్వరూపిణి మాత మతకల్ గ్రామదేవతను తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ ఆలయంలో అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మహేందర్ రెడ్డికి ఆలయ పూజారులు, గ్రామ పెద్దలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్న ఆయన, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు, బిర్మిట్ రఘు, రాజశేఖర్ పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు మాధవరెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, శాన గౌడ, జనార్దన్ రెడ్డి, కిష్టారెడ్డి, సాయిలు యాదవ్, దానప్ప, సిద్ధు పూజారి, ఆలయ పూజారి శానప్ప బోయిన్, కొణింటి శామప్ప తదితరులు హాజరయ్యారు.

శివాలయంకు 400 స్టీల్ ప్లేట్లు,గ్లాసులు అందజేసిన మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్

శామీర్ పేట, నవంబర్ 24(జనం సాక్షి) : శామీర్ పేట లోని శ్రీ రామలింగేశ్వర స్వామి (శివాలయం) ఆలయంకు దాత శామీర్ పే ట గ్రామ మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్ 400 ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. మంగళవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శివాలయం వద్ద జరిగిన అన్నదానం సందర్భంగా మాజీ సర్పంచ్ కిషోర్ 400 ప్లేట్లు గ్లాసులను విరాళంగా ఆలయ ప్రధాన అర్చకులు మురళీధర్ శర్మకు అందజేశారు. భక్తులు అన్న ప్రసాదం పేపరు ప్లేట్లలో తినడం వలన ఆరోగ్యానికి హానికరం కనుక తాను విరాళంగా స్టీల్ ప్లేట్లు అందజేసినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బుర్క వెంకటేష్, వల్లపు బుచ్చిబాబు, బత్తిని కృష్ణ, కనకాల బలరాం, వంగమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి వేడుకలు.. శివాలయంలో భక్తుల దీపారాధనలు



చేవెళ్ల, నవంబర్ 24 (జనంసాక్షి): కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల పట్టణంలోని శివాలయాలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల ప్రాంగణంలో భక్తులు భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి దీపారాధనలు చేశారు. శివనామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

నేడు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో మహా పడిపూజ



తాండూరు నవంబర్ 24(జనంసాక్షి) : మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి మహా పడిపూజను పురస్కరించుకుని మంగళవారం అయ్యప్ప నగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయాన్ని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ రాజు గౌడ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయంలో మహా పడిపూజకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి, నిర్వాహకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడిపూజకు విచ్చేసే భక్తులకు, అయ్యప్ప స్వాములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలి. స్వామి వారి కృపతో ఈ పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరగాలని కోరుకుంటున్నాను. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరుతున్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో 36వ వార్డు కౌన్సిలర్ రుద్ర స్వామి, శ్రీధర్, సోము స్వామి, వినోద్ కుమార్, భాను, ఈశ స్వామి తదితరులు పాల్గొన్నారు.

చలో ఆక్కుపై ఢిల్లీ జయప్రదం చేయాలని అంబర్‌పేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట లేబర్ అడ్డపై పోస్టర్ ఆవిష్కరణ



అంబర్‌పేట్ నవంబర్ 24(జనంసాక్షి) : కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ,శ్రమదోపిడికి బలివుతున్నారని సిఐటియు అంబర్‌పేట జోన్ కన్వీనర్ జి.రాములు అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులు కాలరాస్తూ, కార్మికులకు రక్షణ కవచంలా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ యజమానులకు, కార్పొరేట్ వ్యవస్థకు, అనుకూలంగా వ్యవహరించే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికుల పొట్ట కొడుతున్నాడని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న మేడే 8 గంటల పని దినాన్ని వారు బడా పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా కార్మికులు 12 గంటలు పని చేసే విధంగా లేబర్ కోడ్స్ చెబుతుందని, కార్మికుల శ్రమను దోచి బడా పెట్టుబడిదారులకు వారి చెమటను రక్తాన్ని దోచిపెట్టే విధంగా మోడీ బిజెపి విధానాలు ఉన్నాయని, కార్మికులకు పని గ్యారంటీ లేదని, శ్రమకు తగ్గ వేతనం లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు 42 వేల కనీస వేతనం అమలు చేయాలని, అసంఘటితరంగ కార్మికులకు పని గ్యారెంటీ కల్పించాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, సౌకర్యాలు కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని, వారు డిమాండ్ చేశారు. పట్టణాలలో అడ్డాల మీద పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు పట్టణ ఉపాధి హమీ కింద సంవత్సరానికి ₹200 రోజుల పని గ్యారంటీ కల్పించాలని, కార్మిక అడ్డాలపై కనీస సౌకర్యాలు మంచినీరు, మూత్రశాలలు, ఐదు రూపాయల భోజనం, ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలపై జరిగే ఆక్కుపై టు ఢిల్లీ డిసెంబర్ 1,2,3 తేదీలలోజరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని వారు కార్మికులోకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జోన్ కమిటీ సభ్యులు ఎల్. సోమయ్య, అడ్డా కార్మి కులు మాలోతి ఈర్య, సురేష్, వినోద్, లలిత, బోడ శీను, రాజన్న పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణకు పోలీసుల చొరవ

అల్వాల్‌లో హెల్మెట్ బ్యాంకు ప్రారంభం

అల్వాల్, నవంబర్ 24 (జనంసాక్షి): ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ వినియోగాన్ని పెంచి, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి ఆదేశాల మేరకు, ట్రాఫిక్-1 డీసీపీ కె.రాహుల్‌రెడ్డి చొరవతో అల్వాల్ ఐజీ విగ్రహం కూడలి వద్ద హెల్మెట్ బ్యాంకును ఏర్పాటు చేశారు. తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు మంగళవారం ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.

సామాజిక బాధ్యతలో వాల్యూ గోల్డ్ భాగస్వామ్యం

రోడ్డు భద్రత, ప్రాణరక్షణకు సంబంధించిన ఈ కార్యక్రమానికి వాల్యూ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తన వంతు సహకారం అందించింది. సామాజిక బాధ్యతలో భాగంగా హెల్మెట్ బ్యాంకుకు 150 నాణ్యమైన హెల్మెట్లను విరాళంగా అందజేసింది. సంస్థ సహకారంతో హెల్మెట్ లేని వాహనదారులకు తాత్కాలికంగా హెల్మెట్లు అందుబాటులోకి వచ్చాయి.

24 గంటల్లో సొంత హెల్మెట్ కొనాలి

హెల్మెట్ లేకుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు తాత్కాలికంగా హెల్మెట్ అందజేసి, వారి ఆర్‌సీ లేదా డ్రైవింగ్ లైసెన్స్‌ను భద్రతగా తీసుకుంటారు. 24 గంటల్లోగా సొంతంగా ఐఎస్ఐ గుర్తింపు పొందిన హెల్మెట్ కొనుగోలు చేసి, తాత్కాలికంగా తీసుకున్న హెల్మెట్‌ను తిరిగి అప్పగించిన తర్వాత పత్రాలను వెనక్కి ఇస్తారు. ఇలా ఒక హెల్మెట్‌ను పలువురు వాహనదారులు వినియోగించుకునే అవకాశం కలుగుతుంది.



స్వీయ రక్షణకు హెల్మెట్ తప్పనిసరి

ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. పోలీసుల తనిఖీలు, జరిమానాల భయంతో కాకుండా తమ ప్రాణాల రక్షణ కోసం ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలని, ఈ ప్రయత్నంలో పాత్రికేయులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. గోపాలపురం, బేగంపేట, తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో మూడు నెలల క్రితమే ప్రయోగాత్మకంగా హెల్మెట్ బ్యాంకులను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో లభించిన స్పందనతో అల్వాల్‌లోనూ ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అల్వాల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి.పవన్‌కుమార్‌రెడ్డి, అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జి.జనకిరాములు, బేగంపేట ట్రాఫిక్ సీఐ కె.శ్రీనివాసులు, అడిషనల్ సీఐ డి.ప్రమోద్‌కుమార్, తిరుమలగిరి ట్రాఫిక్ అధికారులు వి.సర్దార్‌నాయక్, వెంకట రమణయ్య, వాల్యూ